A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 137 ఆదివారం డిసెంబర్ 10- 2023 పేజీలు 4. వేల :4 /

## మరో మూడు నెలల్లో ఏపీలో ఎన్నికలు..

# జగన్ వ్యూహం ఏమిటి..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 09:
తెలంగాణలో కొత్త సభ కొలువుదీరింది. ఇక, ఏపీ సంగతేంటి? అక్కడి రాజకీయం రగులుతోంది. ఎప్పుడు ఎన్నికలొస్తాయో చంద్రబాబు చెప్పేశారు. ఎవరికి టికెట్లు ఇస్తానో కూడా క్లారిటీ ఇచ్చారు. మరి సీఎం జగన్ సంగతేంటి? సిట్టింగ్‌లకు మళ్లీ ఛాన్సిస్తారా? మారుస్తారా?

మరో మూడు నెలల్లో ఆంధ్ర ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు వస్తాయని చంద్రబాబు చెబుతున్నారు. అందుకు తగ్గట్టు వ్యూహరచన చేస్తున్నారు. జనసేనతో పొత్తుపై చాలా క్లారిటీతో ఉన్నారు చంద్రబాబు. సీట్ల పంపకాల మీద కూడా మాటలు నడిచాయి. ఎవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి, ఎక్కడ–ఎవరు బరిలోకి దిగాలో కూడా అవగాహనకు వస్తున్నారు. గెలిచే వారికే టికెట్లంటూ ప్రకాశం జిల్లా పర్యటనలో పసుపు దండుకు కుండబద్దలు కొట్టి చెప్పేశారు చంద్రబాబు నాయుడు.

టీడీపీ – జనసేన పొత్తు విషయంలో ప్రత్యర్థి వైసీపీ కార్నర్ చేస్తున్న అంశం ముఖ్యమంత్రి ఎవరు అని. ఈ విషయంలో పవన్ చొరవ తీసుకున్నారు. తాను, చంద్రబాబు కలిసి సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తామంటూ జన సైనికులకు స్పష్టంచేశారాయన.

మరి, అధికార పార్టీ దారెటు? తెలంగాణ ఎన్నికల ఫలితాల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఖరి ఏంటి? తెలంగాణ ఎన్నికల ఫలితాలు కళ్లముందే ఉన్నాయి. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఘోరంగా ఓడిపోయారు. అరడజను మంది మంత్రులు కూడా మట్టికరిచారు. కేసీఆర్ నాయకత్వంలో బలంగా, తిరుగులేని శక్తిగా ఉందనుకున్న బీఆర్ఎస్ చాలాచోట్ల అడ్రస్ గల్లంతైంది. ఆ ఫలితాల నుంచి జగన్ పాఠాలు నేర్చారా.. ఇదే అసలు ప్రశ్న. సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ టికెట్లు ఇస్తారా? ప్రోగ్రెస్ రిపోర్ట్ ఆధారంగానే ఛాన్స్ ఇస్తారా? ఇదిప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

మరోవైపు.. తెలంగాణ ఎన్నికల ఫలితాల్ని చూస్తే.. సంక్షేమం కంటే ప్రజలకు అందుబాటులో ఉండడం అనే కాన్సెప్ట్ బాగా వర్కౌట్ అయింది. కేసీఆర్ సహా కేటీఆర్ మొదలుకుని మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ తమకు అందుబాటులో లేరని, అహంకారం పెరిగిపోయిందని ప్రజలు భావించారు. కర్రుకాల్చి వాత పెట్టారు. సరిగ్గా ఇదే విషయంలో ఏపీలోని ప్రతిపక్షం ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తోంది. విర్రవీగితే ఫలితం ఎలా ఉందో చూశారుగా అంటూ చంద్రబాబు నాయుడు డైరెక్ట్ ఎటాక్ మొదలుపెట్టారు. దీనిపై మంత్రులు ఎదురుదాడి చేస్తున్నారు.

మరోవైపు.. తెలంగాణలో లేదనుకున్న కాంగ్రెస్ గెలవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఒకప్పుడు ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లుంది.. అంటూ కేసీఆర్ చేసిన ప్రచారం ఎందుకు ఎదురుతన్నింది? వీటిపై ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. అదే సమయంలో కేసీఆర్ ఎక్కడైతే సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చారో.. అక్కడ కారు స్పీడుగానే సాగింది. సిట్టింగ్‌ల పనితీరు, ప్రజలకు అందుబాటులో లేకపోవడం కాంగ్రెస్‌కు కలిసొచ్చింది. ఇదే పాయింట్‌పై ఏపీ విషయానికి వస్తే.. ఒకప్పుడు తన పాదయాత్రలో ప్రజల్లోకి చొచ్చుకెళ్లిన జగన్మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు దూరమయ్యారనే విమర్శలు ఉన్నాయి. అదే టైంలో చంద్రబాబు, లోకేష్, పవన్.. వివిధ



కార్యక్రమాలతో ప్రజల మధ్య తిరుగుతున్నారు. ఈ విషయంలో సీఎం జగన్ రియలైజేషన్ అవుతారా? మరి, సిట్టింగ్ ఎమ్మెల్యేల విషయంలో ఒకసారి రిపోర్టుల ఆధారంగా అని, మరోసారి అందరికీ టికెట్ ఇస్తానంటూ చెప్పారాయన.

ఫైనల్‌గా ఏం చేస్తారనేది ఆసక్తిగా మారింది. కాకపోతే, కేసీఆర్‌కు, జగన్‌కు మధ్య తేడా చూస్తే.. తెలంగాణలో ప్రశాంత్ కిషోర్ టీమ్‌కు కేసీఆర్ కటీఫ్ చెప్పారు. జగన్ కంటిన్యూ అవుతున్నారు. ఐప్యాక్ టీం సభ్యులు రాష్ట్రమంతా ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరును పర్యవేక్షిస్తున్నారు. వాళ్లిచ్చే రిపోర్ట్ జగన్‌కు కచ్చితంగా ప్లస్ కానుంది. మరి, వాళ్లమీదనే ఆధారపడతారా? సొంత నివేదికలు తెప్పించుకుంటారా? అటు విపక్షంలో ఫుల్ జోష్ కనిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే తాము గెలిచిపోయినట్టు భావిస్తున్నారు. ఎవరు ఎలా ప్రజల మనసు గెలుస్తారనేది మరికొద్ది రోజుల్లో వ్యూహాలు సిద్ధం అవుతాయి.

## జగన్‌కు ఉల్లిగడ్డకు.. ఆలుగడ్డకు తేడా తెలియదు..!

# రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి..?



ఆంధ్ర ప్రగతి గుంటూరు డిసెంబర్ 09:
తెలుగుదేశం–జనసేన గెలుపు మార్పునకు నాంది పలకాలని, రైతు ప్రభుత్వాన్ని తీసుకొచ్చి రాష్ట్రాన్ని గెలిపించుకుందామని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.రైతు బాధల్ని పట్టించుకోని ముఖ్యమంత్రిని దేవుడు కూడా క్షమించడని ఆయన ధ్వజమెత్తారు. విపత్తు నష్టం నుంచి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కనీసం ప్రధానిని కోరలేదని విమర్శించారు.

మిగ్?జాం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటనలో భాగంగా బాపట్ల, పర్చూరు, పత్తిపాడు నియోజకవర్గాల్లో రైతులు, ప్రజలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. పర్చూరులో రైతులను పరామర్శించి వారి కష్టాలు తెలుసుకున్నారు. రైతులకు విత్తనాలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు.

రైతు బాధల్ని పట్టించుకోని ముఖ్యమంత్రిని దేవుడు కూడా క్షమించడని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఒక వ్యక్తి అహంకారానికి రాష్ట్ర రైతులు బలైపోయారని మండిపడ్డారు. అన్నదాతల ఆత్మ బలిదానాలకు సీఎం అసమర్థతే కారణమని దుయ్యబట్టారు. తుపానుపై రైతుల్ని అప్రమత్తం చేస్తే నష్టం తగ్గేదన్నారు.

కనీసం ప్రధానిని కూడా కోరలేదు: విపత్తు నష్టం నుంచి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కనీసం ప్రధానిని కూడా కోరలేదని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్ర సాయం అడగాలని కూడా ఈ ముఖ్యమంత్రికి తెలియదేమోనని చంద్రబాబు ఎద్దేవా చేశారు. కనీసం అడ్డుకోవడం కూడా తెలియని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ అని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డికి ఇసుకపై ఉన్న ప్రేమ, రైతుల పైనా, నీటి నిర్వహణ పైనా లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. డ్రైనేజీ, సాగునీటి, రహదారుల వ్యవస్థల్ని పూర్తిగా నాశనం చేశాడని ఆక్షేపించారు.

పట్టిసీమ నీటిని ముందుగా వదిలినా అక్టోబర్ నాటికే పంట చేతికొచ్చేదని తుపాను నష్టం రైతులకు తప్పేదన్నారు. చెరుకూరు గ్రామం మీదుగా వెళ్తూ పంట నీటమునిగి దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్రీనివాసరావు అనే రైతు దంపతులను చంద్రబాబు పలకరించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందక పోగా, దెబ్బతిన్న పంటను పొలం నుంచి తీసేందుకే పెట్టుబడికి మించి ఖర్చవుతోందని రైతులు విలపించారు.

రైతుకు 2 లక్షల సాయం: నిండా అప్పులపాలైపోయామంటూ రైతులు బాధను వ్యక్తం చేశారు. మళ్లీ అప్పు పుడితే కానీ దెబ్బతిన్న పంటను తొలగించలేమని కన్నీటి పర్యంతమైయ్యారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న 6 ఎకరాల మిరప తోటను పీకేస్తున్న తీరును చూసి చలించిపోయారు. వెంటనే రైతుకు 2 లక్షల సాయాన్ని బాబు ప్రకటించారు.

తెలుగుదేశం–జనసేన గెలుపు మార్పునకు నాంది పలకాలన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లమల డ్రైన్ పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయామనే అధైర్యంతో అఘాయిత్యాలు చేసుకోవద్దని చంద్రబాబు రైతుల్ని కోరారు. అనంతరం పత్తిపాడు నియోజకవర్గంలోని చిననందిపాడు, పెదనందిపాడులో చంద్రబాబు పర్యటన సాగింది.

పర్చూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబుని చూసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. స్వాగతాలు వద్దని చంద్రబాబు వారిస్తున్నా వినని అభిమానులు ప్రతీ గ్రామంలో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అందరికీ అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. రోడ్డుకు ఇరువైపులా మహిళలు నిలబడి హారతులు పట్టి చంద్రబాబుకు స్వాగతం పలికారు.


# రైతులందరూ కిసాన్ క్రెడిట్ కార్డులు తీసుకోవాలి

కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం 17 పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మోదీ గ్యారెంటీ వ్యాన్ ద్వారా 17 పథకాల గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం అందరూ సంకల్పం తీసుకుని పనిచేయాలని నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. రూ.2 వేల విలువైన ఎరువుల బస్తాను రైతులకు సబ్సిడీపై రూ.266కే ఇస్తున్నామని వెల్లడించారు. రైతులు అందరూ తప్పనిసరిగా కిసాన్ క్రెడిట్ కార్డు తీసుకుని, దానిపై ప్రయోజనాలు పొందాలని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నానో ఫర్టిలైజర్ల పట్ల రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.



## ఎన్నికలుఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని

# పిలుపునిచ్చిన చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి ప్రకాశం జిల్లా డిసెంబర్ 09:
ఏపీలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. మూడు నెలల విరామం తరువాత చంద్రబాబు ప్రజల మధ్యకు వచ్చారు. ఎన్నికలకు పార్టీ నేతలను సమాయత్తం చేస్తున్నారు. జనసేనాని పవన్ తో కలిసి సభల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ సిద్ధం అవుతోంది. అటు బీజేపీ వైఖరిని గమనిస్తున్నారు. నవ్ ఆర్ నెవర్ గా మారుతన్న ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబు పార్టీ ఇంఛార్జ్ లకు కీలక మార్గదర్శకం చేసారు. బీజేపీ ఆలోచనలపైన స్పష్టత ఇచ్చారు. ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలను హెచ్చరించారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో వచ్చినా రావచ్చని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో మాదిరిగా ఎన్నికలు ఎప్పుడో ఏప్రిల్‌లో వస్తాయని నింపాదిగా ఉండొద్దని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జులకు స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వేగంగా కదులుతోందని చెప్పారు. ఫిబ్రవరి చివరిలోనే పోలింగ్ వచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదన్నారు. లేదా మార్చి మొదటివారంలో రావచ్చని అప్రమత్తం చేసారు. ఎన్నికలకు వ్యవధి తక్కువగా ఉందన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని ఇన్‌చార్జులు నిరంతరం ప్రజల్లో ఉండాలని గట్టిగా కోరారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన మనకు కీలకమైన అంశంగా చంద్రబాబు పేర్కొన్నారు. అభ్యంతరాలు ఏమున్నా శనివారంలోపు లిఖితపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేయాని నిర్దేశించారు. ఈ విషయంలో బద్దకించవద్దని స్పష్టం చేసారు. అధికార పార్టీ వైసీపీ ప్రజల మద్దతు కోల్పోయిందని చెప్పుకొచ్చారు. ఓటర్ల జాబితాలో అవకతవకలతో గెలవాలని చూస్తోందన్నారు. ఆ ప్రయత్నాన్ని గట్టిగా ఎదుర్కోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ అధికారాలు చాలా పెద్దవని... తెలంగాణలో డీజీపీని కూడా సస్పెండ్ చేశారని చంద్రబాబు గుర్తు చేసారు. మనం ప్రతి అక్రమాన్నీ దాని దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వాటిపై చర్యలు తీసుకునేలా మన పోరాటం మనం చేద్దామని చంద్రబాబు సూచించారు.తెలంగాణ ఫలితాలతో మార్పు : ప్రజలతో నిత్య సంబంధాలు ఉంటే వారే గెలిపిస్తారని చంద్రబాబు స్పష్టం చేసారు. ఎవరు వచ్చినా కలవడానికి మన ఇంటి తలుపులు తీసి ఉండాలని సూచించారు. వారితో మమేకమై పనిచేయాలని స్పష్టం చేసారు. అహంభావం పనికిరాదన్నారు. తెలంగాణ ఎన్నికల్లో అది ఎటువంటి ప్రభావం చూపించిందో మీరంతా చూశారని చెప్పుకొచ్చారు. అహంభావం ప్రదర్శించిన వారు ఇళ్లకు పోయారని వ్యాఖ్యానించారు. ప్రజల్లో ఉన్నవారు గెలిచారని చెప్పారు. గత రెండ్రోజులుగా అక్కడేం జరుగుతోందో కూడా చూడాలన్నారు ప్రజలను కలవడానికి మనం నిర్మించిన ప్రజావేదికను జగన్ ప్రభుత్వం కూలగొట్టింది. ప్రజలు సీఎంను కలవడానికి అడ్డుగా ఉన్న ఇనుప కంచెలను తెలంగాణ సర్కారు తొలగించిందని వివరించారు. ఈ రెంటినీ ప్రజలు పోల్చి చూసుకుంటున్నారని వివరించారు. జనం తగిన సమయంలో తమ తీర్పును బలంగా ఇస్తారని చంద్రబాబు పేర్కొన్నారు.

# టిడిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తే తరిమి కొట్టండి. -ఎమ్మెల్యే శిల్ప రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు నందువార్డు ఇంచార్జ్ అనిల్ అమృతరాజ్ రాష్ట్ర దృశ్యకత డైరెక్టర్ సునీత అమృతరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 191 వారోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రతిగడప తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా వైఎస్ఆర్ ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రజలకు సచివాలయాలు ఏర్పాటు చేయడంతో వారి సమస్యలను అక్కడే పరిష్కరించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన నడుస్తుందని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను



పరిష్కరించుకోవడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి సంక్షేమ పథకం ప్రజల గడప వద్దకే తీసుకొచ్చిన ఘనత మన రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తెలుగుదేశం నాయకులు సంక్షేమ పథకాలపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని వచ్చే 2024 ఎలక్షన్లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురుతుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్



హుస్సేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు కౌన్సిలర్స్ కృష్ణమోహన్, శాదిక్ భాష, పార్ధుదు,ల రహంతుల్లా, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ ,అంజి, రామచంద్రుడు, మా భాష, అప్పన్న, వార్డ్ వైసిపి నాయకులు బత్తుల శేషగిరి, రాజారాం, సుబ్బరాయుడు, శేషక్క, సూరి ,భాస్కర్ ,చెరుకు మహేష్ ,కాశీ ,రవి ,దేవి, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో రాణించాలి.

## - నెహ్రూ స్కూల్ కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి.


ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, డిసెంబర్ 09:
ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు విజయనగరం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనె నంద్యాల జిల్లా జట్టుకు బనగానపల్లె లోని నెహ్రూ విద్యా సంస్థల విద్యార్థులు ఎంపికైనట్టు కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి తెలిపారు. తమ విద్యాసంస్థలు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక సేవ కార్యక్రమాలు మొదలగు వాటిలో మెరుగు పడేందుకు తగిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఎంపికకు విశేషంగా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమల్ తేజ రెడ్డి డైరెక్టర్




రవితేజ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిట్టం రామసుబ్బారెడ్డి (సమితి రామ సుబ్బారెడ్డి) అశ్రునివాళి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాల జిల్లాలో సమితి రామసుబ్బారెడ్డిగా పేరు ప్రఖ్యాతలు పొందిన పీట్టం రామసుబ్బారెడ్డి శివైక్యం పొందారు. వీరి అన్న పిట్టం వెంకటసుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ గా బాధ్యతలు కొనసాగించారు. గ్రామంలో కర్ణం సుబ్బారెడ్డిగా ఉన్న ఆయన కుమారులు వీరు పిట్టం రామసుబ్బారెడ్డి పిట్టం వెంకటసుబ్బారెడ్డిలు. పిట్టం రామసుబ్బారెడ్డి, సమితి రామసుబ్బారెడ్డి గా పేరు ప్రఖ్యాతలు సాధించారు. ఈర్నపాడు గ్రామంలో 1970 ఏళ్లలో 18 ఏళ్లుగా ఏకగ్రీవంగా పిట్టం వెంకటసుబ్బారెడ్డి సర్పంచులుగా కొనసాగారు. పిట్టం రామసుబ్బారెడ్డి, పిట్టం వెంకటసుబ్బారెడ్డి వీరు ఇరువురు చెప్పిందే విధంగా సాగే తరుణంలో ఎంతో మందికి ఉపాధి ఆసరా కల్పించిన వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతలు సాధించారు. అన్నదమ్ములుగా ఉంటూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బండి ఆత్మకూరు మండలం ఈర్లపాడు గ్రామానికి చెందిన పిట్టం రామసుబ్బారెడ్డి విశ్రాంత సమితి రామసుబ్బారెడ్డి మృతి చెందారు. ఈర్నపాడు గ్రామానికి చెందిన (సమితి రామ సుబ్బారెడ్డి) పిట్టం రామసుబ్బారెడ్డి మృతితో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. తమకు ఎంతో ఆసరాగా నిలిచి తమ కుటుంబానికి వారు కృషి చేశారంటూ గుర్తు చేసుకున్నారు. పిట్టం రామసుబ్బారెడ్డి మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితమ కుటుంబాలకు తీరని లోటని పేర్కొన్నారు. పిట్టం రామసుబ్బారెడ్డి (సమితి రామసుబ్బారెడ్డి) ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.



# మాదిగలు ఐక్యతతో వర్గీకరణ సాధించుకుందాం

**- పేదల జీవితాలలో వెలుగులు నింపిన జగన్ కు అండగా ఉందాం.**
**-ఎంపీలు నందిగం సురేష్ ఎంపీ మార్గాని భరత్ రామ్ నగర మాదిగల ఆత్మీయ కలయికలో వక్తలు పిలుపు.**

ఆంధ్ర ప్రగతి రాజమహేంద్రవరం, డిసెంబర్ 09:
ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉందామని బాపట్ల ఎంపీ నందిగం సురేష్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం జాంపేట లోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలో రాజమండ్రి నగర మాదిగల ఆత్మీయ కలయిక స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా దొండపాటి సుధాకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎంపీ నందిగం సురేష్ , రాజమహేంద్రవరం ఎంపి మార్గాన్ని భరత్ రామ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని వర్గాలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి పేద పిల్లలకు ఇంగ్లీష్ చదును నేర్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. 14 సంవత్సరాల టిడిపి పాలనలో వారు రాష్ట్రాని దోచుకోవడం తప్ప ప్రజల అభివృద్ధికి చేసిన మేలు లేదని విమర్శించారు. వ్యవసాయ కుటుంబం ,బడుగు బలహీన వర్గాలకు చెందిన తమను ఎంపీలను చేసి ఢిల్లీ పార్లమెంటు కు పంపించి ప్రధాని మోడీ, సోనియా గాంధీ వంటి నాయకుల మధ్య తమను కూర్చోబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నగరం ఎంపీ భారత్ ఆధ్వర్యంలో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో భరత్ రామ్ ను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని కోరారు. రాజమహేంద్రవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కన్వీనర్ గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగల కు గుర్తింపు తక్కువ అని, మాదిగలకు ప్రాముఖ్యత కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ మాదిగల ఐక్యతతో ఉండి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు మాదిగలను ఉపయోగించుకుంటున్నారు తప్ప వారికి అభివృద్ధికి కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల జరుగుతున్నప్పటికీ తూర్పుగోదావరి జిల్లాలో మాదిగల పట్ల వివక్షత కొనసాగుతుందని అన్నారు.
రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
మాదిగల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని, వర్గీకరణ సాధించుకునే తరుణం ఆసన్నమైందని అన్నారు. రాజమండ్రి లోని మన సంఘీయుల ప్రాబల్యం గల 14పేటలలోని వారంతా ఒకచోట చేరి ఐక్యత సాధించాలన్నారు. అందుకే ఇలాంటి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన హక్కులను పోరాటం చేసి సాధించుకోవా లన్నారు. రాచర్ల



నాగేశ్వరరావు సభా నిర్వహణ చేయగా నగర టిడిపి అధ్యక్షుడు రెడ్డి మణి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. మాదిగ సోదరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, వారికి అన్నివేళలా అండదండలు అందిస్తామని అతిధులు పేర్కొన్నారు. పైడిమళ్ల సుందరరాజు ప్రార్ధన చేసారు. మాజీ ఎంపీపీ దారా ఏసురత్నం,మాజీ కార్పొరేటర్లు కోరుమిల్లి విజయశేఖర్, బొట్ల సూర్యారావు, ఈతకోట బాపన సుధారాణి, దొండపాటి కృష్టాఫర్ , వెంద్రపాటి వీర్రాజు, అనపర్తి సురేంద్ర, రాచర్ల నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది యార్లగడ్డ అశోక్ కుమార్, కాపారపు రాజబాబు, మల్లారపు సత్యానందం, వెంద్రపాటి సురేష్ ,తుత్తరపూడి రమణ, వైరాల అప్పారావు, పెందుర్తి సునీల్, డా శ్రీధర్, పెనుమత్స సురేష్,యల్లబెల్లి ఝాన్సీ, ఈతలపాటి కృష్ణ, యార్లగడ్డ అశోక్ , వెంట్రపాటి వీర్రాజు, గెడ్డం వెంకట రత్నం, ముప్పిడి దైవ వరప్రసాద్, కె రవికుమార్, ముప్పిడి రాజు, సవరపు రాజు, పెనుమాక జయరాజు,బుంగ దావీదు, తోలేటి రామ్ ప్రసాద్, ముమ్మిడివరపు యోహాను,బల్లంకుల రాజు,గెడ్డం వెంకట రత్నం,బుంగ ఏలియా, రామవరపు కోటేశ్వరరావు,ఉప్పాటి అప్పారావు,బిక్కవోలు రమేష్, కోరుమిల్లి దేవదాసు,పలివెల రాజు, కాదా రవికుమార్ తదితరులను కమిటి సభ్యులు పాల్గొన్నారు.




# గ్రామీణ కష్టజీవుల ధర్నాకు తరలి రండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
వలసలు, కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే గ్రామాలలో ప్రారంభించాలని కష్టజీవులను ఆదుకోవాలని, ఈనెల 14వ తేదీన గురువారం రోజు విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, స్థానిక సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లు చేయడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు.. జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో రైతు సంఘం కొకన్వీనర్ సోమన్న, నాయకులు సాంబ, మస్తాన్, మహబూబ్బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆశల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
ఆశాల సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 14, 15వ తేదీల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు 36 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయండి.ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని పని భారం తగ్గించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 36 గంటల నిరసన దీక్ష, వంట వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి, ఏసురత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి, బాల వెంకట్ డి, లక్ష్మణ్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రమణకుమారి నాయకురాలు షమీం, శిరోమణి, వసంత లతో కలిసి శనివారం సిఐటియు కార్యాలయంలో 36 గంటల వంట వార్పు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు వి, బాల వెంకట్ డి, లక్ష్మణ్ ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి, రమణ కుమారీ లు మాట్లాడుతూ ఆశాల కనీస వేతనం ఇవ్వాలని వారిపై పని భారం తగ్గించాలని ప్రభుత్వ సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశల నియామకాల్లో రాజకీయ నాయకుల జోక్యం తగ్గించాలని ప్రభుత్వమే నియామకాలు జరపాలని అర్హత కలిగిన ఆశలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా గుర్తించాలని ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు వేతనంతో కూడిన మేటర్నరీ లీవులు అమలు చేయాలని ఇల్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోవిడ్ కాలంలో చనిపోయినటువంటి ఆశలకు 10 లక్షల చెల్లించాలని మరణించిన కుటుంబాల్లో ఒకరిని ఆశలుగా తీసుకోవాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా డిసెంబర్ 14 15వ తేదీలలో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు 36 గంటల నిరసన దీక్షలు తో పాటు వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 36 గంటల నిరసన దీక్ష కార్యక్రమానికి వంటావార్పు కార్యక్రమానికి నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పోషక విలువలు- వాటి ఆవశ్యకత గురించి అవగాహన పోటీలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాల పట్టణములోని బాలాజి కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాటశాల యందు పోషక విలువలు వాటి ఆవశ్యకత గురించి విద్యార్థుల తల్లి తండ్రులకు ఆహారం పోషక విలువల గురించి పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహణాధికారులుగా పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ సుధాకర్ సర్ గారు మరియు ముఖ్య అతిథులు శ్రీ కృష్ణ చైతన్య మరియు శ్రీమతి దివ్య కృష్ణ న్యూట్రిషనిస్టు విద్యార్థులు మాతృమూర్తులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలను రుచి చూశారు. వాటి తయారి విధానాలు, వాటిలోని పోషక విలువలు, న్యూట్రియంట్స్, విటమిన్స్ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి శ్రీ సుధాకర్ సర్ గారి చేతుల మీదుగా కానుకలు బహుకరించారు. తదుపరి మాతృమూర్తులు పోషక ఆహార విలువలు వాటి వలన పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల పరిపూర్ణంగా ఉంటుందని వివరించారు. ముఖ్య అతిథులు పోషక ఆహారాలను గురించి మరిన్ని సలహాలు, సూచనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# మాకు ఇష్టం లేకున్నా కండువాలు వేశారు.

- మేము ఎప్పటికి వైఎస్సార్‌సీపీలో ఉంటాం. - వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్నో లాభాలు పొందాం.

-పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి అండగా ఉంటాం. -నాగశేషులు, నారాయణ, రాముడు.



ఆంధ్ర ప్రగతి గడివేముల డిసెంబర్ 09:
మేము వ్యక్తిగత కారణాలతో శుక్రవారం కర్నూలుకు వెళ్లింటే టీడీపీలో చేరినట్లు ప్రచారం చేయడం మంచిది కాదని గడివేముల మండలం గడిగరేవుల గ్రామానికి చెందిన నాగశేషులు, నారాయణ, రాముడులు తెలిపారు. వీరు శనివారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటి వద్ద కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుంచి వైఎస్సార్‌సీపీలో ఉన్నాం. ప్రభుత్వంలో మా కుటుంబాలు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా బాగుపడ్డాము. దీంతో వైఎస్సార్‌సీపీని వదిలి పెట్టే పరిస్థితి లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని వదిలి మునిగిపోయిన టీడీపీ పార్టీలో చేరేది లేదని స్పష్టం చేశారు. తామంతా వచ్చే ఎన్నికల్లో మన ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి అండగా ఉంటామని తెలిపారు. గడిగరేవుల సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఎవరూ పార్టీ వీడలేదని అనవసరంగా పచ్చ మీడియా ప్రచారం చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే పేదల పక్షాన నిలబడి అందరికీ న్యాయం చేస్తున్నారని కొనియాడారు. కర్నూలుకు వ్యక్తిగత కారణాలతో వెళ్లిన వారిని బలవంతంగా కండువాలు వేసి టీడీపీ పార్టీలో చేరినట్లు ప్రచారం చేయడం దారుమణమన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమం చూసి ఓర్వలేక ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారన్నారు. అనంతరం పాణ్యం ఎమ్మెల్యేను పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జక్కుల వెంకటరమణ, చింతల గోవిందరాజులు, నగిరి శివుడు, గోపాలయ్య, కో అప్షన్ సభ్యుడు ఉశేన్‌భాష, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మాదాల నారాయణస్వామికి విప్లవ జోహార్లు.




ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు డిసెంబర్ 09:
విప్లవ పోరాటయోధుడు ఆదర్శ కమ్యూనిస్టు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి పదవ వర్ధంతి జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక నందికొట్కూరు పట్టణంలోని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పుడతారు గిడుతారు అందరి మరణం ఒకటి కాదు కొందరి మరణం ఎంతో మందిని ప్రభావితం చేస్తుంది వారు తమ కోసం తమ కుటుంబం కోసం కాకుండా ప్రజల కోసం జీవిస్తారు ప్రజల కోసం మరణిస్తారు.వారి ఆశయం ఉన్నతమైనది వారు చేసిన త్యాగం ప్రదర్శించిన పట్టుదల ఉన్నతమైనది అటువంటి కొద్దిమందిలో కామ్రేడ్ మాదాల నారాయణస్వామి ఒకరు అని ఆయన కొనియాడారు .నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తన ఆచూకీ తెలుపమని తన తమ్ముళ్లు కామ్రేడ్ మాదాల కోటయ్య. మాదాల నరసయ్యలను పోలీసులు కాల్చి చంపిన మొక్కు వోనిదీక్షతో పోరాడి కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరయ్యారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేసిన తర్వాత జరిగిన ఎన్నికల్లో శాసనసభ్యుడిగా. ఒంగోలు పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందారు .ఆ పదవులను అధికార దర్పణం కోసం కాకుండా పీడత ప్రజల సమస్యలను చర్చించే వేదికగా ఉపయోగించుకున్నారు .విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ జరిగిన ఉద్యమంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన పార్లమెంటరీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. భారతదేశంలో ఉన్న అర్థవలస .అర్థ భూస్వామ్య వ్యవస్థను సమూలంగా మార్చాలంటే పార్లమెంటరీ పంతా సరైనది కాదని విప్లవ పంతాను ఎన్నుకున్నారు .గ్రామాలను కేంద్రంగా చేసుకొని ప్రజాపంతలో ఉద్యమాన్ని నిర్మించడానికి ఆయన తన యుక్తి శక్తులన్నీ ధార పోశారు లీగల్ .ఇల్లీగల్ ఉద్యమాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రతిఘటన పోరాటాన్ని కి వెన్నుదన్నుగా నిలబడ్డారు.అంతిమ శ్వాస వరకు విప్లవ కమ్యూనిస్టుగా జీవించాడు .ఆయన నిర్మించిన పోరాటాలను ఆదర్శంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల హక్కులను సాధించుకున్నప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతా మనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కోశాధికారి ఏం గోపాల్. సంఘం నాయకులు ఆర్ రామాంజనేయులు .ఆర్ శివ .ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దేవన్న .రమణ .ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# డిజేబుల్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవ వారోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
పట్టణంలోని జగజ్జన నగర్ కార్యాలయం సమీపంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ న్యాయవాది తులసి రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పర్ల దస్తగిరి,రవి కిండర్ గార్డెన్ స్కూల్ అధినేత పడకండ్ల సుబ్రహ్మణ్యం చైర్మన్ ఆకుమల్ల రహీం డిఎస్ మహమ్మద్ హనీఫ్ ట్రస్ట్ చైర్మన్ డిఎస్ రసూల్, ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ నంద్యాల కోఆర్డినేటర్ ఫయాజ్, పల్లె వెంకటసుబ్బయ్యఆరీఫ్ తదితరులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వికలత్వం శరీరానికే గాని మనసుకు కాదా అని వికలాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. డీఎస్ రసూల్ వందమంది దివ్యాంగులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు . దివ్యాంగులకు ఫయాజ్ గారు అన్నదానం చేశారు. జై భారత్ ఫౌండేషన్ వారు వికలాంగులకు సహకారం అందించారు .ఈ కార్యక్రమంలో స్పందన బ్లడ్ పీపుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ వలి, కిరణ్ కుమార్, యల్లయ్య,నబి రసూల్, జీవనజ్యోతి వికలాంగుల సంఘం ఆత్మకూరు అధ్యక్షులు వేణుగోపాల్, వివిధ మండలాలు నుండి వచ్చిన 120 మంది వికలాంగులు హాజరయ్యారు.

# నేడు బ్రహ్మనంధీశ్వర స్వామి దేవస్థానంలో లక్ష బిల్వార్చన

. ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాల పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు రాచకొండ మురళీకృష్ణ శర్మ మరియు సురేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక్



మాసంలో మాసశివరాత్రి కి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని కార్తీకమాసంలోని మాస శివరాత్రి మహాశివరాత్రి లాంటి గొప్పదైన రోజని ఈరోజు న శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి వారికి ప్రాతకాల సమయంలో పంచామృతాలతో అభిషేకం జరిపిన అనంతరం లక్షబిల్వాచన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న సమయంలో ఆలయ ప్రాంగణంలో స్వామివారి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నం భుజించి వెళ్ళవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలెనని, చైర్మన్ కోలా నాగభూషణం మరియు కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.




# ప్రారంభమైన జిల్లాస్థాయి చదరంగం పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం స్థానిక హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ విద్యా శ్రీ ,రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఈ జిల్లాస్థాయి పోటీలలో చూపిన ప్రతిభ ఆధారంగా విజయవాడ, తిరుపతి లలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక చేయడం జరుగుతుంది అని నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. పోటీలలో దాదాపు 150 మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం.

-ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 09:
ఈ నెల 19 వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో నిర్వహించే జగనన్న విద్యా కానుక కార్యక్రమానికి విచ్చేయుచున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి" పర్యటనను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ నెల 19 వ తేదీన పాణ్యం నియోజకవర్గానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త సహకరించాలని,అందరూ హాజరవ్వాలని కోరారు. అదేవిధంగా నేను పిలిచిన వెంటనే మీరందరూ వచ్చినందుకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బీవై.రామయ్య పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, జడ్పీటీసీలు,సర్పంచులు, ఎంపిటిసిలు,కార్పొరేషన్ల చైర్మన్ లు,డైరెక్టర్లు,వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు డిసెంబర్ 09:
ఓర్వకల్ ప్రజాసంఘాల కార్యాలయంలో ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి చంద్రబాబు ఎస్ మధుసూదన్ సిఐటియు నాయకులు వి సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పి చాంద్ బాషా లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల నూటికి 70% వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం దేశంలో వేలాదిమంది రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు బలవంతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. దీనికి ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని విస్మరించడమేనని విమర్శించారు. రైతులు అతివృష్టి అనావృష్టి వల్ల ప్రతి సంవత్సరం పంటలు సక్రమంగా రాక అప్పుల మీద అప్పులు తెచ్చి పండిన అర కొర పంటలకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని విస్మరించకుండా తగు చర్యలు చేపట్టి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి తక్షణమే రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15 న కర్నూల్ లో జరిగే ప్రదర్శన బహిరంగ సభను రైతులు కవులు రైతులు కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 09:
మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి శ్రీమతి వైఎస్ భారతి రెడ్డి"
జన్మదినం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల మరియు కర్నూలు జిల్లా ల అధ్యక్షులుకాటసాని రాంభూపాల్ రెడ్డి,బీవై.రామయ్య ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి ఒకరినొకరు తినిపించుకుని శ్రీమతి వైఎస్.భారతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మీడియా వేదికగా.ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, సుధాకర్ బాబు,కంగాటి శ్రీదేవమ్మ,మాజీ ఎంపీ బుట్టా రేణుక, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి,పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో వైసిపి చూపు మైనార్టీ నాయకుడి వైపు వుందా..?

## -డి.ఎస్. హాభిబుల్లా కు వైసీపి అసెంబ్లీ టికెట్టు ఇవ్వనున్నారా.? -నంద్యాలలో మారుతున్న సమీకరణాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నవనందుల కోటలో రాజకీయాలు వేడి పుట్టిస్తున్నాయి.తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి.నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం సంచణాలకు మారిపోనుంది.నంద్యాల అంటేనే సంచలణాలకు పెట్టింది పేరు.తాజాగా తెలుగుదేశం పార్టీలో నంద్యాల అసెంబ్లీ ఇంచార్జీ గా కొనసాగుతున్న భూమా బ్రహ్మ నంద రెడ్డి ని తొలగించి సీనియర్ తెలుగుదేశం మైనార్టీ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్ కు నంద్యాల అసెంబ్లీ ఇంచార్జీ గా అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే వైసిపి అధిష్టానం వచ్చే ఎన్నికల్లో నంద్యాల వైసిపి పార్టీ నుంచి మైనార్టీ నాయకుడికి అసెంబ్లీ టికెట్టు ఇచ్చే ఆలోచనలో వున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలోనే డి.ఎస్. హాబీ బుల్లా పేరును పరగినలోకి తీసుకున్నట్లు నవమాచారం.రాజకీయాలకు,వ్యాపారాలకు నిలయంగా మారింది నంద్యాల.ప్రధానంగా మైనార్టీ ఓటు బ్యాంక్ అధికంగా వుండడంతో రాజకీయ పార్టీల చూపు ఈ సారి మైనార్టీ వర్గాల నాయకుల వైపు మళ్ళింది.గతంలో టిడిపి లో శాసనసభ్యులు గా,విద్యా శాఖ మంత్రిగా,మండలి చైర్మన్ పదవులు మైనార్టీ నాయకులైన ఎన్.ఎం.డి.ఫరూక్ పదవులు పొందారు.రాజకీయ మలపుల్లో భాగంగా ఉపఎన్నికల్లో భూమా బ్రహ్మ నంద రెడ్డి కి సీటు కేటాయించింది.వైసిపి తరుపున శిల్పా మోహన్ రెడ్డి పోటీలో నిలబడ్డారు.తెలుగుదేశం తరుపున చంద్ర బాబు నాయుడు,వైసిపి తరుపున అప్పటి ప్రతిపక్ష పార్టీ నాయకులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి లు ప్రచారం చేశారు. బై ఎలక్షన్ లో భూమా విజయం సాధించారు.వైసిపి లో మైనార్టీ నాయకులు లేకపోవడాన్ని వైసిపి అధిష్టానం గుర్తించింది.అనూహ్యంగా రాజకీయాల్లోకి 2014 లో





ముస్లిం యువతలో మంచి క్రేజీ వున్న డి.ఎస్. హాబీ బుల్లా పోటీ చేసి పెద్ద పార్టీ నాయకులకు వణుకు పుట్టించారు.ఆ ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి విజయం సాధించారు.ఎన్నికలు ముగిసిన తర్వాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పడడంతో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.మైనార్టీ లకు నేను వున్నాను అంటూ భరోసా కల్పిస్తూ రావడంతో మంచి పేరు సంపాదించుకున్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలో గుంటూరు లో నారా హమారా అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు ఎటువంటి మేలు చేయలేదనీ భహి రంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శించడం తో అప్పటి టిడిపి ప్రభుత్వం 9 మంది పై రాజ ద్రోహం కేసు నమోదు చేసింది.దీంతో డి.ఎస్.హాభిబుల్లా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించారు.మైనార్టీ నాయకుల దృష్టిలో పడ్డారు.2019 లో వైసిపి ప్రభుత్వం రావడంతో 9 మందిపై కేసులు ఎత్తివేసింది.వైసిపి పార్టీ లో చేరే సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఎమ్మెల్సీ పదవి ఇషాకు బాషా కు వరించింది.హాభిబుల్ల నిరాశ పడకుండా ప్రభుత్వ మైనార్టీ సలహాదారులుగా నియమించింది.తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఫరూక్ కు అసెంబ్లీ టికెట్టు అధికారికంగా ప్రకటిస్తే వైసిపి నుంచి మైనార్టీ నాయకుడికి ఇవ్వాలనే ఆలోచన వున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలోనే గట్టిగా నిలబడే ధైర్యం వున్న మైనార్టీ యువ నాయకులు ఇవ్వాలనే ఉద్దేశంతో వున్న వైసిపి అధిష్టానం హబిబుల్ల వైపు చూపు నిలిపినట్లు సమాచారం.నంద్యాలలో ఐ ప్యాక్ టీమ్ లోతుగా సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది.రెండు పార్టీలు మైనార్టీ వర్గాల నాయకులకు టికెట్టు ఇచ్చే ఆలోచన వుండడంతో మిగతా నాయకుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది.వైసిపి లో అధిష్టానం హాభిబుల్ల కు ఇస్తుందో మరో మైనార్టీ నాయకులకు ఇస్తుందో వేచి చూద్దాం.

# గత ఎనిమిది వారాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ వేతనాలు వెంటనే చెల్లించాలి

ఆదోని:
మండలంలోని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు సుమారు 8 వారాలు ఉపాధి హామీ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో సంఘం మండల అధ్యక్షులు రంగన్న అధ్యక్షతన ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితుల వలన ఉపాధి హామీ పనులు గత నవంబర్ ముందు నుండే ప్రారంభమయ్యాయని చాలా గ్రామాల్లో చేసిన పనికి నేటికీ వేతనాలు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అలాగే వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు పనులకు వెళ్లే పరిస్థితి లేదని వారికి అదనంగా వంద రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. వేతనం



కూడా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, కొలతల రేట్లు పెంచాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధన ముఖ హాజరును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న కూలీలు చెల్లించాలని ఉపాధి పని దినాలు 100 రోజులు అదనంగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి కర్ణ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు ఒక క్వింటాల్ కు 10 వేల రూపాయలు ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలి

## ఏ పి రైతు సంఘం డిమాండ్

ఆదోని :
పత్తి రైతుల జిల్లా సదస్సు రైతు సంఘం మండల అధ్యక్షులు శేఖర్ అధ్యక్షతన మార్కెట్ యార్డ్ నందు జరిగిందిఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు, ఆదోని అభివృద్ధి వేదిక నాయకులు ఆదినారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కే పరమేష్ మాట్లాడుతూ
పత్తి పంటకు క్వింటాల్ కి 10వేల రూపాయలు ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు పత్తి పంటకు కనీసం మద్దతు ధర%జ%2o50 శాతం ప్రకారం నిర్ణయించి అమలు చేయాలనీ, పత్తి పంటకు క్వింటాల్ కి 2000 రూపాయలు బోనస్ గా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని, సీసీఐ ద్వారా పత్తి



పంటను కొనుగోలు చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో దాదాపు 6 లక్షల హెక్టర్ల వరకు పత్తి పంటను రైతులు సాగు చేస్తుంటే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2 లక్షల హెక్టార్లకు పైగా ప్రత్తి పంటను సాగు చేస్తున్నారని వారన్నారు. ప్రస్తుతం మార్కెట్లో 6 – 7వేలుకు మించి ధర దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదే పద్ధతిలో పత్తి ధరలు కొనసాగితే భవిష్యత్తులో పత్తి సాగు తగ్గే అవకాశం ఎక్కువ ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పత్తికి



కనీసం క్వింటాల్ కి 10 వేల రూపాయలు గిట్టుబాటు ధర కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.
ఈ సదస్సులో రైతు సంఘం మండల కార్యదర్శి బి అయ్యప్ప, రైతు సంఘం జిల్లా నాయకులు ఈరన్న, రైతు సంఘం మండల నాయకులు చిన్నతిక్కన్న, హనుమంతు రెడ్డి, ఏలియా, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి రంగనాథ్, మండల నాయకులు రహిమాన్, కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, తిక్కప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు కే. రాజేంద్రన్ మృతికి ఘనంగా నివాలి.

ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల డిసెంబర్ 09:
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేరళ రాష్ట్ర సమితి కార్యదర్శి కె రాజేంద్రన్ 73 సంవత్సరాలు ఈరోజు ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. కార్మిక కర్షక వర్గానికి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఏఐటియుసి జాతీయ స్థాయిలో పనిచేసి కేరళ రాష్ట్రంలో మూడుసార్లు శాసనసభ్యుడిగా నేడు కేరళలో పరిపాలన చేసినటువంటి ఎల్డిఎఫ్ కన్వీనర్ గా వామపక్ష ఉద్యమానికి అండగా ఉండి పేద ప్రజల పక్షపాతిగా నిరంతరం పోరాటం చేసే పోరాట యోధుడు నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు అలాంటి నాయకుడు మరణం ప్రజాస్వామ్యానికి తీరనిలోటని వారి ఆశయాలను ఆలోచనలను నేడు దేశంలోని యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని బేతంచర్ల పాత బస్టాండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ మండల కార్యదర్శి వై భార్గవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సుగుణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తిరుమలేశు దస్తగిరి సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు భాస్కర్ అంబాపురం మాజీ ఎంపీటీసీ మెంబర్ బాలస్వామి సోమన్న సిపిఐ నాయకులు కోన రామకృష్ణ శ్రీరాములు తిమ్మయ్య నాగేష్ శంకర్ రామ్ దాస్ శివ శ్రీను శరత్ ప్రసాద్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్కా, బెట్టింగ్ మాఫియాలపై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 09:
నంద్యాలలో రెచ్చిపోతున్న మట్కా మాఫియా బెట్టింగ్ మాఫియా వెంటనే అధికారులు దృష్టి సాగించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ అధికారుల కోరడం జరిగింది కొన్ని ప్రధాన కూడళ్లు జగజ్జనని నగర్ నూనెపల్లె ఫ్లైఓవర్ మరియు చాన్ చాంద్ బాడ కాళి కమ్మ గుడి మహానంది శర్వా దేవాలయం ప్రాంతాలను అడ్డగా చేసుకొని ఈ దందాను కొనసాగిస్తున్నారు కొంతమంది మాఫియా గాల్లు గతంలో ఎన్ని మార్లు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చిన వీరి తీరు మారడం లేదు ఏముందిలే కొంతకాలం జైలు జీవనం కొనసాగించి మళ్లీ బయటకు



వస్తాము అనే ధైర్యంతోనే వీరి దందాను కొనసాగిస్తున్నారు.పేదలు కష్టపడిన సొమ్ము మట్కా మాఫియా బెట్టింగ్ గాళ్లు .కేవలం ఇండియా మ్యాచ్ లే కాకుండా బెట్టింగ్లే ప్రధాన ధ్యేయంగా ఏ దేశాలు ఆడినా కూడా వారి మీద బెట్టింగ్ కట్టి డబ్బులు సంపాదించుకుంటున్నారు. ఈ తతంగమంతా అంత మొబైల్ ఫోన్లలోనే జరుగుతుంది. కాబట్టి వీరి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది మట్కా అయినా బెట్టింగ్ అయిన మొబైల్ ఫోన్ల ద్వారానే ఈతంగమంతా కొనసాగిస్తున్నారు .మాఫియా గాళ్లు ..పోలీసులంటే భయం లేదు మీడియాలు అంటే భయం లేదు కేవలం బెట్టింగ్ మాఫియా గాళ్లు.. కొంతమంది చోటా గల్లీ రాజకీయ నాయకులు సైతం ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు. అన్న వాదనలు కూడా పోలేదు అటువంటి వారిని వెంటబడి గమనించి అరెస్టు చేయాలని ముస్లిం హక్కుల పోరాడ సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ఎండి యూనుస్ తెలిపారు.


# సునీత ఒకేషనల్ కాలేజీలో ఫేర్వెల్ డే వేడుకలు.

### -నృత్యాలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులు.

### -ఒకేషనల్ విద్యతో తొందరగా ఉద్యోగం పొందే అవకాశం ఉంటుంది.

### -జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

నంద్యాల పట్టణంలోని డేనియల్ పురం సి ఆర్ సి చర్చిలోని ఫంక్షన్ హాల్ యందు సునీత ఒకేషనల్ కళాశాల మదర్ తెరిసా కాలేజీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు అంగరంగ వైభవంగా విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో ఆటపాటలతో ప్రెస్సర్స్ డే అండ్ ఫేర్వెల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న




గిరిజన సంఘం నేతలు రాజు నాయక్ రవి నాయక్ అలాగే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువజన సంఘం అధ్యక్షులు రామచంద్రుడు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2020లో కాలేజీ స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు తీర్చిదిద్దుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు సాధించారన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఎంతో క్రమశిక్షణగా నైపుణ్యాలను నేర్పిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అనేక రకాల ఉద్యోగాలలో ఒకేషనల్ విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని అందరూ జాగ్రత్తగా చదివి మంచి మార్పులతో మంచి ఫలితాలు సాధించి కాలేజీ యజమాన్యానికి కాలేజీకి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ఉద్యోగాలు సాధించాలని యువతకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులు విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

